# కృష్ణమ్మ పరవళ్లు..



ప్రకృతిలోని అణువణువూ సౌందర్యమే. చూసే మనసుకు కళ్లుండాలేగాని జగమంతా నందనవనమే. తెలుగుగంగ ప్రాజెక్టులో అంతర్భాగమైన ఉపజలాశయాలన్నీ జలకళతో శోభిల్లుతున్నాయి. ఈముచ్చట చూడటానికి ఆకాశం నుంచి








హరివిల్లు నేలకు నడచివచ్చినట్టుంది. కృష్ణమ్మ గలగలలు మనసున ఉప్పొంగే అలలై పర్యాటకుల మనోవీధిలో అందమైన కాన్వాసును

చిత్రిస్తున్నాయి. ఆకుపచ్చని కొండల ప్రాంతం నుంచి సాగిన తెలుగుగంగ పథకంపై వేసే ప్రతిఅడుగూ ఒక గొప్ప అనుభూతిని ఆనందాన్నీ మిగిలిస్తుంది. నమ్మలేని నిజాన్ని కళ్లెదుట నిలుపుతోంది. కాలజ్ఞాన కర్త వీరబ్రహ్మేంద్ర స్వాముల వారిని దర్శించుకొననేందుకు వెళ్లే ప్రతి పర్యాటకుడు తప్పక చూసేది బ్రహ్మంసాగర్ రిజర్వాయర్‌నే. సహజసిద్ధమైన సౌందర్యంతో అలరారుతున్న తెలుగుగంగ పథకం పర్యాటకులు తప్పనిసరిగా చూడాల్సిన వాటిలో ఒకటిగా మిగులుతోందనడం అతిశయోక్తి



కాదు. నల్లమల అడవిలో ప్రతి అణువూనూ స్పర్శిస్తూ కృష్ణమ్మ దువ్వూరు మండలం చల్లబసాయపల్లె సమీపంలోని గంగ సబ్సిడరీ రిజార్వాయరు-1కి చేరి కడప గడపకు సరికొత్త ఒరవడి సృష్టించింది. తన అందాలతో పర్యాటకులను మంత్ర ముగ్ధులను చేస్తున్నది. జలాశయం పరీవాహకంలోని కొండలు చూడముచ్చటగా ఉన్నాయి. చెన్నై ప్రజల దాహార్తి రైతాంగం తాగు సాగునీటిని తీర్చేందుకు వెళ్తూ కృష్ణమ్మ చేస్తున్న పరవళ్లు







పర్యాటకులను పరవశింప చేస్తోంది. ప్రకృతి రమణీయమైన నల్లమల అటవీ ప్రాంత పరిధిలో తెలుగుగంగ పథకం వెళ్లడం పర్యాటక కేంద్రంగా అలరారుతోంది. రెండు కనుమల మధ్య అనంతరాయుని చెరువుపై నిర్మించిన గంగ సబ్సిడరీ రిజర్వాయరు-1, కొండల మధ్యకెళ్లే లింకుకాలువ సి, డి-బండ్స్, బ్రహ్మంసాగర్ ప్రధానకాలువ బ్రహ్మంసాగర్ జలాశయం







పర్యాటకులను ఆకట్టుకుంటున్నాయి. కృష్ణమ్మ రాకతో తెలుగుగంగ పథకం అందాలతో అలరారుతోంది.గంగ





# తెలుగు గంగ



రాయలసీమ సాగునీటి అవసరాలకు కృష్ణాజలాలు ప్రాణప్రదమైతే ఆనీటి మళ్లింపుకు శ్రీశైలం రిజర్వాయరు ఆయువు పట్టు. అప్పటి మద్రాసు ప్రజలకు 5 టీఎంసీల తాగునీరు అందించేందుకు కృష్ణానది పరివాహక రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్నాటక, ఆంధ్రప్రదేశ్ మధ్య 1976లో అప్పటి కేంద్ర మంత్రి బాబు జగజ్జీవన్‌రావు సమక్షంలో ఒక ఒప్పందం జరిగింది. మద్రాసుకు తాగునీరు వదిలే ఆఫ్‌టెక్ పాయింట్ విషయం రెండు రాష్ట్రాల ప్రమేయం మాత్రమే ఉండాలని ఆంధ్రప్రదేశ్ గట్టిగా వాదించింది. కర్నాటక, మహారాష్ట్ర ల ఉండరాదనే షరతుతో శ్రీశైలం రిజర్వాయరు నుంచే నీరు ఇవ్వడానికి అంగీ కారం కుదిరింది. ఆషరతే తెలుగుగంగకు 1978లో తెలుగుగంగ ప్రాజెక్టు పనులుమొదలు కాగా 1982లో తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు ఎం.జి.రామచంద్రన్, కోట్ల విజయభాస్కరరెడ్డి మధ్య చర్చలు జరిగాయి. ప్రాజెక్టు నిర్మాణ విషయమై ఇరువురు ముఖ్యమంత్రుల ఒప్పందం జరగడమే తరువాయి. ఆంధ్రప్రదేశ్‌కు ఈదశలోనే ఎన్నికలు రావడం ఎన్టీరామారావు ముఖ్యమంత్రి పదవి అలంకరించడంతో ఈపథకానికి తెలుగుగంగగా ఆవిర్భవించింది. మొదట పైపుల ద్వారా తమిళనాడు ప్రజలకు తాగునీరు అందించేందుకు పథకం రూపకల్పన జరిగింది. కృష్ణా నీళ్లను రాయలసీమ ప్రాంతం నుంచి తీసుకెళ్లడం సీమ జిల్లాల నుంచి వ్యతిరేకత వచ్చింది. ప్రజా ఉద్యమానికి తలొగ్గిన అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీరామారావు సీమ జిల్లాలైన కర్నూలు, కడప, చిత్తూరు, నెల్లూరు జిల్లాల్లో ఐదు లక్షల 70 వేల ఎకరాలకు సాగునీరు అందించే సేద్యపునీటి ప్రాజెక్టుగా రూపాంతరం చేశారు. అప్పటి ప్రధాని ఇందిరాగాంధి ఆశీస్సులతో 1983 ఏప్రిల్ 30న ముఖ్యమంత్రులు ఎం.జి.రామచంద్రన్, ఎన్టీరామారావు కాలజ్ఞాన సృష్టికర్త శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల స్వస్థలం నందు బ్రహ్మంసాగర్‌కు శంఖుస్థాపన చేశారు. అలాగే చెన్నముక్కపల్లె వద్ద ఆఫ్‌టెక్ రిజర్వాయరు నిర్మించేందుకు శిలాఫలకం వేశారు. అప్పటి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ చేతుల మీదుగా 25 కోట్ల రూపాయల చెక్కును ఎం.జి.రామచంద్రన్ శ్రీ

> శ్రీశైలం రిజర్వాయరు నుంచే నీరు ఇవ్వడానికి అంగీ కారం కుదిరింది. ఆషరతే తెలుగుగంగకు 1978లో తెలుగుగంగ ప్రాజెక్టు పనులుమొదలు కాగా 1982లో తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు ఎం.జి.రామచంద్రన్, కోట్ల విజయభాస్కరరెడ్డి మధ్య చర్చలు జరిగాయి.



ఎన్టీ రామారావుకు అందించారు. రాయలసీమ వరప్రసాదినిగా తెలుగుగంగ పథకాన్ని అభివర్ణిస్తూ గత తెలుగుదేశం ప్రభుత్వం ఎంతో ఆర్భాటం చేసింది. అయితే సేద్యపు నీటి అవసరాలు తీర్చడం కంటే మద్రాసుకు తాగునీరు అందించే పనులకు అధిక ప్రాధాన్యత చూపింది. 1983-84 నుంచి 1989-90 వరకు ఏడేళ్లలో పథకం కోసం ఖర్చు చేసిన నిధులు రూ. 387 కోట్లు. దాదాపు రూ. 311 కోట్లు నిధులు మద్రాసుకు తాగునీరు అందించే పనుల నిర్మాణానికి, నెల్లూరుజిల్లాలోని సోమశిల పథకానికి ఖర్చుపెట్టారు. కేవలం రూ. 76 కోట్లు వ్యయం చేసి కర్నూలు జిల్లాలో అరకొర పనులు చేశారు. తెలుగుగంగ పథక నిర్మాణానికి అంకురార్పణ జరిపిన కాంగ్రెస్ నిధుల కేటాయింపు పైచేయిగా నిలిచింది. 1990-91 నుంచి 1994-95 మధ్య కాలంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మద్రాసు తాగునీటి నిర్మాణకు ఖర్చు చేసిన నిధులు రూ. 40 కోట్లు. ప్రాజెక్టుకు కేటాయించిన నిధులు రూ. 493 కోట్లు. ఆతర్వాత తొమ్మిదేళ్లు అధికారంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం తెలుగుగంగను నాన్‌ప్రయార్టీ కింద పెట్టిన ఘనత చంద్రబాబుకే దక్కింది. నామమాత్రపు నిధులు కేటాయించి చేతులు దులుపుకొంది. నామమాత్రపు నిధుల వల్ల ప్రాజెక్టు నిర్మాణం ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా ఉండిపోయింది. జిల్లాలో 1.65 లక్షల ఎకరాలకు సాగునీరు మృగ్యమైంది. రెండు దశాబ్ధాల సుదీర్ఘ కాలం సాగునీటి చిరకాలవాంఛ స్వప్నంగానే మిగిలింది. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఇప్పటి ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి చరిత్ర సృష్టించారు. కడప జిల్లా వాసుల కల సాకారం చేశారు. ఘనకీర్తిని స్వంతం చేసుకొన్నారు. జలయజ్ఞంలో ప్రజలను భాగస్వామ్యం చేసిన ఘనత ఆయనకే దక్కింది. తెలుగుగంగ నిర్మాణం కొరకు రెండు దశాబ్ధాలుగా రూ. 1700 కోట్లు ఖర్చు చేయగా వై.ఎస్.. ప్రభుత్వం రెండేళ్లలో మరో రూ. 1700 కోట్ల నిధులు జలయజ్ఞం కింద ఖర్చు చేస్తున్నారు. కడప జిల్లాలోని తెలుగుగంగ పెండింగ్ ప్రాజెక్టు పనులకు 2005-06, 2006-07లో రూ. 440 కోట్లు కేటాయింపులు జరిగాయి. ఆగస్టు 2007 డిసెంబరుకు గంగ పథకం పూర్తి అవుతుంది. మైదుకూరు, బద్వేల్ నియోజకవర్గాల్లో 1.70 లక్షల ఎకరాలకు దప్పిక తీరనుంది. అధికారం అందీ అందగానే ఆరు నెలల కాలంలో మొదటిసారిగా కడప కరవు నేలను కృష్ణమ్మ స్పృశింప చేసి ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి రికార్డు సృష్టించారు. తెలుగుగంగ పథక అంతర్భాగం సబ్సిడరీ రిజర్వాయరు-1 నుంచి గత రెండేళ్లుగా నీరు నడిపించారు. దువ్వూరు, మైదుకూరు మండలాల పరిధిలోని 15 వేల ఎకరాలకు సాగునీరు అందుతున్నది. ఈఏడాది సబ్సిడరీ రిజర్వాయరు-2, బ్రహ్మంసాగర్ కింద 50 వేల ఎకరాలకు సాగునీరు అందించేలా కార్యక్రమం పూర్తి అయ్యింది.యు.పి.ఎ. ఛైర్‌పర్సన్ సోనియాగాంధి స్వహస్తాలతో గంగ జలధార బీడువారిన పొలాలవైపు పరుగులు తీసింది.

కడప జిల్లాలోని 98.286 కి.మీ నుండి 108.569 కి.మీ వద్ద గల సబ్సిడరీ రిజర్వాయరు-1 వరకు గంగ ప్రధాన కాలువలో ఐదు వేల క్యూసెక్కుల నీటి ప్రవాహం జరిగే విధంగా కాలువ నిర్మాణం జరిగింది. కర్నూలు జిల్లా సరిహద్దులోని 94 కి.మీ వద్ద స్లూయిస్ ఏర్పాటు జరగాల్సిన విషయాన్ని రైతులు ప్రజాపథంలో చర్చకు తీసుకొచ్చారు . 38, 39 బ్లాకుల్లో డిస్ట్రిబ్యూటరీ నిర్మాణ ఆవశ్యకతను అసెంబ్లీ ద్వారా ఎమ్మెల్యే డి.ఎల్.రవీంద్రారెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. దువ్వూరు మండలంలోని ఇడమడక, నారాయణపల్లె, బయనపల్లె, కృష్ణంపల్లె, కానగూడూరు, భాకరాపేట గ్రామసీమలకు ప్రయోజనం కలిగించే



# తర తరాల

రాయలసీమ జిల్లాలకు కరువు కొత్త కాకపోయినప్పటికీ వాటి నివారణకు తీసుకునే చర్యలు మాత్రం కొత్తే. శతాబ్దాల పర్యంతం ఈ నేలను కరువులు పీడించినప్పటికీ శాశ్వత కరువు నివారణ పథకాలను ఏ ప్రభుత్వమూ అమలు చేయలేదు. ఈ విషయంలో భారత దేశాన్ని పాలించిన పూర్వపు చక్రవర్తులు, మహారాజులు నయం అనిపిస్తుంది. క్షామ నివారణ కోసం వాళ్ళు తీసుకున్న చర్యలు ఈనాటికీ అనుసరణీయంగా ఉన్నాయి. అనావృష్టి వల్లనే తరచూ కరువులు వస్తున్నాయని, వాటిని నివారించడానికి నీటి వనరులు అభివృద్ధి చేయడం ముఖ్యమని గ్రహించి అందుకోసం అనేక విధాలుగా పాటుపడ్డారు. చాళుక్యులు, చోళులు, కాకతీయులు, విజయనగర చక్రవర్తులు నిర్మించిన తటాకాలు, కాలువలు మొదలైన నిర్మాణ శిథిలాలు ఇప్పటికీ దేశమంతా కనిపిస్తాయి. విజయనగర చక్రవర్తులు కొండలను గోడలుగా ఏర్పరచి మహాతటాకాలు నిర్మించారు. తుంగభద్రా నది నుంచి కాలువలు తవ్వించి సాగుకు వీలు కల్పించారు.

కొన్ని శతాబ్దాలుగా వరుస కరువులకు పుట్టినిల్లుగా ఉన్న రాయలసీమను విజయనగర చక్రవర్తులు పాలించిన 200 సంవత్సరాలలో కరువు వచ్చినట్లు ఏ చరిత్రకారుడూ చెప్పలేదు. అంతేకాదు ఆ కాలంలో ఆ ప్రాంతాలను సందర్శించిన

సీమ జిల్లాలు దేశానికి రాష్ట్రపతిని, ప్రధాన మంత్రిని, రాష్ట్రానికి ముఖ్య మంత్రుల్ని ఇచ్చాయి.
అయినా నీటి దప్పిక తీర్చినవారు లేరు.





పాశ్చాత్యులందరూ రాయలసీమ పాడిపంటలతో తుల తూగుతుండేదని రాశారు. దానికి కారణం బహుశా వారి కాలంలో ఎన్నో నీటి వనరులు నిర్మించి ఉండడం, రాయలసీమ నడిబొడ్డు ప్రదేశం వారికి రాజధానిగా ఉండడం, ధనరాశులు, ధాన్యపురాశులు అక్కడ నిల్వ చేసి ఉండడం వల్ల కాబోలు. మనం చరిత్రను ఎంత తవ్వుతూ వెళ్ళినప్పటికీ వరదలను గురించి దొరికినంత విస్తృత సమాచారం కరువును గురించి దొరకడం కష్టంగా ఉంది. మొదట్నుంచీ కూడా ఏ ప్రభుత్వ యంత్రాంగం కరువులను గురించిన సమగ్రమైన లెక్కలు పొందుపరచలేదు. ఆకలి చావులకు మరో కారణాలు చూపిస్తూ వచ్చారు.

బహమనీ సుల్తాను ఫిరోజ్‌షా హయాంలో క్రీ.శ. 1396లో మహారాష్ట్ర ప్రాంతంలో ప్రారంభమైన కరువు కృష్ణా, గోదావరి నదుల మధ్య మైదానమంతటినీ తుడిచిపెట్టుకుపోయింది. దాని దెబ్బ నుంచి కోలుకోవడానికి ఆ ప్రాంతీయులకు మరో మూడు దశాబ్దాలు పట్టింది. ఈ కరువుకి 'దుర్గాదేవి కరువు' అని పేరు. తరువాత తెలంగాణ పరిపాలకుడైన రెండవ మహమ్మద్‌షా హయాంలో 1472-73 సంవత్సరాలలో బీజాపూరు కరువు ప్రారంభమైన దక్షిణాపథానికి పాకి ప్రజల్ని బాగా పీడించింది. రెండేళ్ళపాటు వర్షాలు లేవు. మూడవ సంవత్సరం వర్షం కురిసిందిగానీ, పొలం దున్నేందుకు రైతులే లేరు. ఇప్పడు కూడా కరువు వాత పడిన జనాలను గురించి లెక్కలు లేవు.

ఆంగ్లేయులు మన దేశంలో అడుగుపెట్టక ముందు కూడా మన రాజులకు, సామంతులకు, వితరణశీలులకు ఒకరకమైన సాంప్రదాయక నమ్మకం ఉండేది చెరువులు, కాలువలు, నూతులు తవ్వించడం పుణ్యమని. రాజులు, నవాబులు పరస్పరం తమను తాము కలహించుకొనుచుండగా ఇంగ్లీషు వర్తకులు దేశాన్ని స్వాధీనం చేసుకున్నారు. చాలా ఏళ్ళ పర్యంతం వారు తమ వర్తక లాభాలను చూసుకున్నారే గానీ పాడిపంటల అభివృద్ధి చేయడంగానీ, పూర్వపు రాజులు నిర్మించిన నీటి వనరులను కాపాడడానికి ఏ మాత్రం కృషి చేయలేదు. అందువల్ల పాతకాలపు తటాకాలు, జలాశయాలు, నూతులు పాడుపడి శిథిలమయ్యాయి.

అదిగో, ఆ దశలోనే వచ్చాయి ఎన్నో కరువులు. మానవ జాతి గజగజా వణికిపోయేంత దారుణమైన కరువులు. క్రీ.శ. 1790-92ల మధ్య వచ్చిన క్షామానికి పుర్రెల కరువు అని పేరు. చచ్చినవాళ్ళను పూడ్చేవాళ్ళు లేక దేశమంతా పుర్రెలతో నిండిపోయిందట. అది అప్పటి బొంబాయి-హైద్రాబాద్ రాష్ట్రాల నుంచి ఉత్తర సర్కారులోకి వ్యాపించి దేశ జనాభాను తుడిచిపెట్టింది. బీదవారు చాలామంది అన్నం లేక చనిపోయారు. మరెంతోమంది దూరదేశాలకు వలస పోయారు. జనసంఖ్య చాలా తగ్గిపోయి వ్యవసాయం క్షీణించింది.

తరువాత చిన్నాచితక కరువులు వచ్చినప్పటికీ 1832-33 సంవత్సరంలో వచ్చిన కరువులు దేశాన్ని అతలాకుతలం చేశాయి. అది నందననామ సంవత్సరం 1833 ప్రారంభం నుంచే ఈ నందననామ సంవత్సరపు కరువు వ్యాపించి వృద్ధి అయింది. దీన్నే పెద్ద కరువు అని కూడా పిలుస్తారు. ఆంగ్లేయుల రాజధాని అయిన మద్రాసులో గంజి కేంద్రాలు ప్రారంభించారు. 1830 మే నాటికి అన్నార్థుల సంఖ్య దినానికి 12 వేలకు పెరిగింది. జూన్ నెలలో దినానికి 33 వేల మంది అన్నమోరామచంద్రా అని అల్లాడినారు. రానురాను క్షామం తీవ్రంకాగా ఆగస్టు 19న ధాన్యపు కొట్లు లూటీ జరిగాయి. రోజురోజుకూ దేశం నలుమూలల నుంచి లెక్కలేనంత మంది జనం వచ్చిపడేవారు. 1865-66లో కూడా క్షామం వచ్చింది. అయితే 1876-78 మధ్య వచ్చిన మరో తీవ్రమైన కరువు దక్షిణ భారతదేశాన్నంతటినీ అతలాకుతలం చేసింది. ముఖ్యంగా రాయలసీమ జిల్లాలు ఈ కరువు వాతన బలంగా పడ్డాయి. ధాతునామ సంవత్సరంలో వచ్చిన కరువు కాబట్టి దీనికి ధాతు కరువు అని పేరు వచ్చింది. ఈ కరువు మీద సీమ జిల్లాల్లో ఈనాటికీ అక్కడక్కడా జానపద గేయాలు వినిపిస్తాయి. బహుశా సీమ ప్రాంతాన్ని ఇంతగా కుదిపేసిన కరువు చరిత్రలో మరెప్పడూ గ్రంథస్తం కాలేదేమో. అయితే గతంలోలాగే ఈ

కరువులో కూడా ఎంతమంది మరణించారో సరైన లెక్కలు లేవు. మొత్తం మీద 40 లక్షల జనాభా చనిపోయి ఉంటారని అంచనా వేశారు. కొన్ని కొన్ని ప్రాంతాలలో ఉన్న మొత్తం జనాభాలో సగానికి సగం అదృశ్యమయ్యారు. ధాతు కరువు నాటికి గోదావరి, కృష్ణా నదుల మీద ఆనకట్టలు నిర్మించారు. రెండు డెల్టాలూ పాడిపంటలతో తులతూగసాగాయి. 1850 నాటికి గోదావరి పైన, 1854 నాటికి కృష్ణా నది పైన ఆనకట్టలు కట్టారు. ధాతు, ఈశ్వరనామ సంవత్సరాలలో వచ్చిన కరువుల్ని ఈ రెండు డెల్టాల్లోని మిగులు బియ్యంగానీ, బర్మా, బెంగాల్ మరియు ఇతర తూర్పు దేశాల్నుంచి దిగుమతి చేసుకున్న 7 లక్షల టన్నుల ధాన్యంగానీ ఆదుకోలేకపోయాయి. ఆకలి చావుల్ని నివారించలేక పోయాయి.

ఆంగ్లేయులు నదుల మీద ఆనకట్టలైతే కట్టారుగానీ, కాలువలను విస్తృతంగా అభివృద్ధి చేయలేకపోయారు. కొత్త నీటి వనరులు ఏవీ ఏర్పాటు చేయలేదు. రైలు మార్గాలను విస్తరింపచేయటమే వారి ప్రధాన ధ్యేయంగా ఉండేది. దీంతో దేశం లోపలి భాగాలైన రాయలసీమ ప్రాంతాలకు తీరని దుర్గతి పట్టింది. డెల్టాలు మాత్రం బాగుపడ్డాయి.

గోదావరి - కృష్ణా నదుల మీద ఆనకట్టలు నిర్మించిన వందేళ్ళకు కూడా సీమ జిల్లాలకు సరైన నీటి వసతి కల్పించలేదు. చిన్నచిన్న కరువులకే బీదాబిక్కీ జనం ఆకుల్లా అల్లాడవలసి వచ్చాయి. 1943లో వచ్చిన మరో కరువు, బెంగాల్ - ఒరిస్సా రాష్ట్రాలను బలంగా తాకింది. అంతకన్నా బలంగా రాయలసీమను కుదిపేసింది. బెంగాల్ ప్రజలు పడ్డ అగచాట్ల గురించి పత్రికల్లో విస్తృతంగా ప్రకటించడంతో లోకానికి తెలిసింది కానీ సీమ వాసుల ఆకలి చావులు, బతుకు బాధల గురించిన





వివరాలు లోకానికి తెలిసే అవకాశమే లేకుండా పోయింది. ఇక్కడి కవులు, రచయితలు కూడా బెంగాలి కరువు గురించి గొంతెత్తారే కానీ, సీమ జనాల ఆకలి కేకలు పట్టించుకోలేకపోయారు. అధికారులు ప్రకటించిన మరణాల లెక్కల్లో కూడా ఆకలి బాధల వల్ల చనిపోయారని రాయడం అరుదు. ఆనాడే కాదు ఇవాళ కూడా చావు లెక్కలు సరిగా ప్రకటించడం లేదు. స్వాతంత్ర్యానంతర ప్రజాస్వామ్య ప్రభుత్వంలోని సీమప్రాంత ప్రతినిధులు సైతం మొండి పట్టుదలతో ముందుకు అడుగువేయలేదు. భగీరథ ప్రయత్నాలు చేయలేదు. సీమ జిల్లాలు దేశానికి రాష్ట్రపతిని, ప్రధానమంత్రిని, రాష్ట్రానికి ముఖ్యమంత్రుల్ని ఇచ్చాయి. అయినా నీటి దప్పిక తీర్చినవారు లేరు.

ఈ సమస్యలన్నీ తెలుసుకున్న విద్యావేత్తలైన యువకులు 1970-80 మధ్యకాలంలో నీటి సమస్యపై తీవ్రంగా స్పందించారు. డాక్టర్ వై.యస్.రాజశేఖర్‌రెడ్డి నేతృత్వంలో రాయలసీమ ఉద్యమాన్ని ప్రారంభించారు. ప్రభుత్వాన్ని నిలదీశారు.


ఎన్టీ రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ చేతుల మీదుగా తెలుగుగంగ ప్రాజెక్టులో భాగంగా బ్రహ్మంసాగర్ కోసం పునాది రాయి వేశారు. మధ్యలో పనులు ఆగిపోయాయి. ఎన్నో ఆటంకాలు, అవరోధాలు, నసేమిరా ముందుకు సాగని కాలువ పనులు, రెండు దశాబ్దాలు గడిచినా పూర్తికాని నిర్మాణాలు.

అదిగో, అప్పుడు మళ్ళీ రంగం మీదికి వచ్చారు ఆనాటి జల ఉద్యమకారులు. పరిణతి చెందిన నాయకుడైన ఆనాటి యువకుడు వై.యస్.రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రి కాగానే జలయజ్ఞాన్ని ప్రారంభించారు. ఆఘమేఘాల మీద తెలుగుగంగ కాలువ పనులు పూర్తి చేయించారు.

# పొంగుతున్న జలం

కరవులో కాపురం చేస్తున్నఅన్నదాతకు నిత్యమూ - నిరంతరమూ క్షామమే. సంక్లిష్టమవుతున్న వర్తమాన పరిస్థితుల్లో రైతు ల బతుకు మరింత దుర్భరమై వలసలే శరణ్యంగా మారాయి. ఈనేపథ్యంలో తెలుగుగంగ ఆయకట్టు రైతాంగం కొంత ఊపిరి పీల్చుకొంది. కరెంట్ అవసరం లేకుండానే వ్యవసాయ బోర్ల నుంచి జలం పొంగి ప్రవహించడాన్ని రైతన్నలు నమ్మలేకపోయారు. నిన్నటివరకు కరవు ఫలితంగా అష్టకష్టాలుగా పడ్డ రైతన్నలకు భూగర్భజలాలు చేదోడు వాదోడుగా నిలుస్తున్నాయి. రైతులు, రైతు కూలీలుగా కూలీలు వలస పక్షులుగా మారే అవసరం లేకుండా పోయింది. పైర్లన్నీ ఆకుపచ్చ చీర కట్టుకొని  రైతుల్లో విశ్వాసం పెంచుతున్నాయి. మూగజీవాలకు ఒక గ్రాసం కొరతే లేదు.

పొట్టకూటి కోసం వలసవెళ్ళిన రైతులు తమ పల్లె తల్లి ఒడిని చేరుకొంటున్నారు. తెలుగుగంగ ప్రాజెక్టులోకి కృష్ణజలాలు రావడంతో పరివాహక ప్రాంతాల్లో భూగర్భజలమట్టం అనూహ్యంగా పెరిగింది. ఒకప్పుడు ఐదు వందల అడుగులకు పడిపోయిన నీటిమట్టం కృష్ణాజలాల పుణ్యమా అని ఇప్పుడు పైపైకి ఎగసిపడుతున్నాయి. అంటే మోటారు అవసరం లేకుండానే బోర్ల ద్వారా పైకి ఉరకలేస్తూ రైతులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఈదృశ్యాల్ని చూస్తున్న రైతులు విస్మయంతో ఉబ్బి తబ్బిబ్బు అవుతున్నారు. మైదుకూరు నియోజకవర్గం లోని మైదుకూరు, ఖాజీపేట, దువ్వూరు, బ్రహ్మంగారిమఠంమండలాల పరిధిలో భూగర్భజలాలు అనూహ్యరీతిలో పెరిగాయి.



# కరవు నేలకు... ఆకుపచ్చ తోరణం



గత మూడేళ్లుగా కేసీకీ నీరు విడుదల చేస్తుండటం ఆయకట్టు రైతుల్లో ఆనందబాష్పాలు వెల్లివిరుస్తున్నాయి. కేసీకాలువ ఆయకట్టుపై ఆధారపడ్డ వ్యవసాయ కూలీలకు ఉపాధి దొరికింది. కేసీకాలువ ఆధునికీకరణతో చివరి ఆయకట్టు రైతులు వరి పంట పండించుకొనే సువర్ణావకాశం దక్కింది. వర్షాభావ పరిస్థితులు ఏర్పడినప్పటికీ రైతుల ఊహలు తల్లకిందులు చేస్తూ మూడేళ్లు వరుసగా కేసీకాలువకు నీరు అందించిన ఘనత




కేసీకాలువ కడప జిల్లాకే ప్రధాన జలవనరు. పసిడి పంటలకు చిరునామాగా ఉన్న కేసీ ఆయకట్టుప్రాంత రైతాంగం గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కాసిన్ని తిండి గింజలకు దూరమైంది. 130 ఏళ్లలో ఇటువంటి కరవును కేసీ రైతన్నలు ఎన్నడూ చవిచూడలేదు. మూడేళ్లుగా కరవు కేసీ రైతాంగాన్ని కడగండ్లకు గురిచేసింది. ఒక ఏడాది అరపంటకే పరిమితమైన రైతన్నలు.. ఆపై రెండేళ్లుగా తిండిగింజలు దక్కని దుర్భర పరిస్థితి. కరవు వలసలు, ఆకలి, ఆత్మహత్యలు ఈ కేసీ రైతాంగాన్ని వెన్నంటి వేధించాయి. ఈకరువు ప్రకృతివై పరిత్యమని సరిపెట్టుకోవడానికి వీల్లేదు. ప్రకృతి కన్నా మానవ కృతమైన అపరాధమే కేసీకాలువ కరవుకు ప్రధాన సూత్రధారి. మూడేళ్లుగా అసాధారణ కరవుకోరల్లో చిక్కుకొని విలపిస్తున్న రైతులకు చేయూత కరవైంది.



మొదటి ఏడాది నీళ్లులేక ఎండిన పంటలకు పరిహారం శేషప్రశ్నగా మిగిలింది. పంట నష్టపరిహారం అందించి ఆదుకుంటామన్న పాలకుల మాటలు నీటి మూటలుగానే మిగిలాయి. మిగిలిన రెండేళ్లు ఇదే కష్టాలు, కన్నీళ్ళు పునరావృతమయ్యాయి. ఎన్నికల సీజన్ రైతాంగ వ్యతిరేకత గమనించింది. తెలుగుదేశం ప్రభుత్వం ఉడుతా భక్తిగా కరవు మండలాలు ఎంపికలో కేసీ మండలాలకు ప్రాధాన్యత కల్పించింది. రైతన్నకు ఏవిధమైన సహాయం అందించలేదు. తాగేందుకు గుక్కెడు నీళ్లు లేక అలమటించారుప్రజలు. పరిహారం దేవుడెరుగు మూడేళ్లపాటు కేసీ రైతన్నలపై గత ప్రభుత్వం కన్నెర చేసింది. ఆరుతడి పంటలకు ఒక తడి నీరు అందించి చేతులు దులుపుకొంది. కేసీకాలువ ఆయకట్టు పరిధిలోని జిల్లాలోని దువ్వూరు, మైదుకూరు, ఖాజీపేట, కడప, చెన్నూరు, ప్రొద్దుటూరు, రాజుపాలెం, పెద్దముడియం, చింతకొమ్మదిన్నె, వల్లూరు మండలాలు వస్తాయి. కేసీకాలువ కింద పంటలు పండించుకొనే అవకాశం ఉన్నా గత ప్రభుత్వ విధానాలు క్రాప్ హాలిడేను గుర్తు చేశాయి. అంతకుముందు కేసీకాలువ కడగండ్ల రైతుకు ఆర్థికంగా నష్టం కలిగించాయి. చేతికి పంట దక్కకుండా చేశాయి.

గత ప్రభుత్వ విధానాల ఫలితంగా నష్టం వాటిల్లిన కేసీ రైతాంగం కాంగ్రెస్ ప్రభుత్వం బాసటగా నిలిచింది. ఇంట గెలిచి రచ్చ గెలవాలనే పెద్దల సామెతను అక్షరాల రుజువు చేసి నిరూపించారు. ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారు నూరైనా నూరు ఆరైనా కడప రైతన్నల సమస్యలు పరిష్కరించడంలో అడుగు ముందుకు వేశారు. ఎన్నికల హామీల అమలుకు శ్రీకారం చుట్టారు. ఇది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని నిరూపించారు. రైతు బిడ్డడైన వై.ఎస్.రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి పదవికే వన్నె తెచ్చారంటూ రైతన్నలు మురిసిపోయే పాలన అందించారు. వ్యవసాయానికి చేయూతనివ్వడంలో కడప రైతన్నలు పొలాలవైపు పరుగులు తీసారు. బ్యాంకులచే రుణం అందించి వ్యాపారులు వేధింపుల నుండి విముక్తి కల్పించారు.

శ్రీశైలం రిజర్వాయరు నందు కనీసనీటి మట్టం 834 అడుగులకు నిర్దేశిస్తూ గత ప్రభుత్వం ఇచ్చిన జీఓ 69 ను రద్దు చేసి కేసీకాలువ ఆయకట్టులో క్రాప్ హాలిడే రద్దు చేయడం జరిగింది. శ్రీశైలం జలాశయం నీటి వినియోగంపై ఆంధ్ర, తెలంగాణా ప్రాంత ప్రజాప్రతినిధులు రైతు సంఘాల వత్తిడి అధికమైనప్పటికీ ముఖ్యమంత్రి బేఖాతరు చేస్తూ రిజర్వాయర్ నందు ఎన్నడూ లేని విధంగా 883 అడుగులకు నీటిమట్టం పరిరక్షించగలిగాం. కేసీకాలువకు సాగునీరు అందించి రికార్డు సాధించాం. క్రాప్ హాలిడే ఫలితంగా తిండిగింజలు లేక అల్లాడుతున్న రైతన్నలకు సాగునీటి విడుదల బతుకుపై ఆశను పెంచాం. ఆరుతడి పంటలు వేసే ప్రక్రియ పక్కన పెట్టించాం. వరిపంట వేసేందుకు నీటి సరఫరా చేయించాం. ప్రభుత్వానికి ప్రకృతి సహకరించింది. కేసీ ఆయకట్టులో వరినాట్లు పచ్చబడ్డాయి. ఎన్నడూ లేని విధంగా లక్ష ఎకరాల్లో పంటలుసాగు చేయబడ్డాయి. గత మూడేళ్లుగా కేసీకీ నీరు విడుదల చేస్తుండటం ఆయకట్టు రైతుల్లో ఆనందబాష్పాలు వెల్లివిరుస్తున్నాయి. కేసీకాలువ ఆయకట్టుపై ఆధారపడ్డ వ్యవసాయ కూలీలకు ఉపాధి దొరికింది. కేసీకాలువ ఆధునికీకరణతో చివరి ఆయకట్టు రైతులు వరి పంట పండించుకొనే సువర్ణావకాశం దక్కింది. వర్షాభావ పరిస్థితులు ఏర్పడినప్పటికీ రైతుల ఊహాలు తల్లకిందులు చేస్తూ మూడేళ్లు వరుసగా కేసీకాలువకు నీరు అందించిన ఘనత





పదివేల ఎకరాలకు మోక్షం లభించనుంది. సబ్సిడరీ రిజర్వాయరు-1లో 2.133 టీఎంసీల నీరు నిల్వ చేసుకొనే అవకాశం కలిగింది. చెన్నైకి తాగునీరు అందించే చెన్నముక్కపల్లె ఆధునికీకరణ పనులు పూర్తికావచ్చాయి. ఈకాలువ నుండి మైదుకూరు, *(మిగతా 24వ పేజీలో)*

*(9వ పేజీ తరువాయి)*

ఖాజీపేట మండలాల్లో 21,164 ఎకరాలకు సాగునీరు అందనుంది. ఈఏడాది ఎస్సార్-1 నుండి 40ఎ, 40 బి డిస్ట్రిబ్యూటరీల కింద చిన్నసింగనపల్లె 324 ఎకరాలు, మదిరేపల్లె 125 ఎకరాలు, నీలాపురం 56 ఎకరాలు, దాసరపల్లె 33 ఎకరాలు, టి.ఎస్.పల్లె 28 ఎకరాలు, గొల్లపల్లె 146 ఎకరాలు, గుడిపాడు 180 ఎకరాలు, మనేరాంపల్లె 65 ఎకరాలు, రామాపురం 201 ఎకరాలు, కటికపల్లె 45 ఎకరాలు, గడ్డమాయపల్లె 76 ఎకరాలు, చింతకుంట 159 ఎకరాలు కలిపి 1438 ఎకరాలకు నేటి రబీలో నీటి సరఫరా జరగనుంది.

సబ్సిడ రీ రిజర్వాయరు-2 నందు 2.44 టీఎంసీ నీటిని నిల్వచేసుకొనే సామర్థ్యం ఉంది. ఎస్సార్-2 నుండి మైదుకూరు మండలంలో గంజికుంట రెవెన్యూ పరిధిలో 1840 ఎకరాలు వనిపెంటలో 3753 ఎకరాలు, ఆదిరెడ్డిపల్లె పరిధిలో 791 ఎకరాలు, మిట్టమానుపల్లె పరిధిలో 1475 ఎకరాలు, నంద్యాలంపేట పరిధిలో 3136 ఎకరాలు, ఖాజీపేట మండలం నాగసానిపల్లె పరిధిలో 871 ఎకరాలు వెరసి 10010 ఎకరాలకు నీరు అందించే ఏర్పాట్లు జరుగుతున్నాయి. మొదటివిడతగా గంజికుంట 359 ఎకరాలు, లింగాలదిన్నె 491 ఎకరాలు, వనిపెంట 131 ఎకరాలు, గడ్డమాయపల్లె 186 ఎకరాలు, పిచ్చిపాడు 297 ఎకరాలు, చింతకుంట పిచ్చిపాడు 321, శెట్టివారిపల్లె 175 ఎకరాలు, సోమయాజులపల్లె 150 ఎకరాలు, అన న్నలూరు 214 ఎకరాలు, నంద్యాలంపేట 404 ఎకరాలకు నీరు అందనుంది. శ్రీపోతులూరు వీరబ్రహ్మేంద్ర రిజర్వాయరులో 17 టీఎంసీలు నీరు నిల్వ ఉంచుకోవచ్చు. బ్రహ్మంసాగర్ కుడి,ఎడమ కాలువ 1,32, 500 ఎకరాలకు సేద్యపు నీరు అందాల్సి ఉంది. ఈఏడాది ఎడమ కాలువ కింద ప్యాకేజ్-2 నందు బ్లాక్-1లో 4900 ఎకరాలు, బ్లాక్-2లో 16658 ఎకరాలకు బ్లాక్-3, 4 లో 7202 ఎకరాలు కలిపి 28,773 ఎకరాలకు, ప్యాకెజ్-3 కింద బ్యాక్-1,2,3,4,5 కింద 11,016 ఎకరాలు, బ్లాక్-6 కింద 5500 ఎకరాలు వెరసి 16,021ఎకరాలకు నేటిరబీలో నీరు అందనుంది. కుడికాలువ కింద బీమఠం మండలంలో సోమిరెడ్డిపల్లె 936 ఎకరాలు, చౌదరివారిపల్లె 882 ఎకరాలు, నరసింహాపురం 141 ఎకరాలు, జి.నరసాపురం 460 ఎకరాలు, గుండాపురం 452 ఎకరాలు, డి.నేలటూరు 1894ఎకరాలు, ఇ.నేలటూరు 532 ఎకరాలు , ప్రభలవీడు 151 ఎకరాలు, బూదవాడ 92 ఎకరాలు, దిరసవంచ 2143 ఎకరాలు, నరసింహాపురం 134 ఎకరాలు,నాగిశెట్టిపల్లె 1724 ఎకరాలు, రేకులకుంట 131 ఎకరాలకు, వనంపుల 1900 ఎకరాలు, బద్వేలు మండలం వీరపల్లె 723 ఎకరాలు, కోనసముద్రం 1196 ఎకరాలు, కొంగలవీడు 517 ఎకరాలు, తిప్పనపల్లె 314 ఎకరాలు, పుత్తాయపల్లె 91 ఎకరాలు, వెంకటశెట్టిపల్లె 306 ఎకరాలు, గొడుగునూరు 223 ఎకరాలు, రాజుపాలెం 105 ఎకరాలు చెరువుల ఆయకట్టు 1115 ఎకరాలకు గంగ జలాలు పారనున్నాయి. ఎడమ కాలువ కింద బీమఠం మండలంలోని సోమిరెడ్డిపల్లె 2445 ఎకరాలు,



# రైతు బాంధవుడు 'రవీంద్రుడు'





















# కృష్ణా జలాలతో ...



రాయలసీమది తరతరాల కరవు. రైతుల్నుంచి కూలీలవరకూ అందరూ కరవు కష్టాలు పడ్డవారే.. చితికిపోయినవారే... నిన్నటి వరకూ రొమ్ము విరుచుకుని తిరిగిన ఇరవై ఎకరాలరైతులు సైతం కరువు దెబ్బకు చతిలకిలబడ్డారు. ఇక కూలీల సంగతి ప్రత్యేకించి చెప్పాలా. వారికి వలసలు అనివార్యమయ్యాయి. తమ బిడ్డల్లాంటి మూగజీవాలను కబేళాలకు తరలించారు. కసాయి కరవు ఎంత పనిచేసింది? మనుషుల్ని ఊర్ల నుంచి వేరు చేసింది. ఆర్థికంగా అన్ని విధాలా దెబ్బతీసింది. గుక్కెడు నీళ్ల కోసం పల్లెల గొంతులు తడారిపోయాయి. వర్షాభావ పరిస్థితులు అనుకూలించక మెట్ట ప్రాంతాల్లో వ్యవసాయం కుదేలయ్యింది. ఈపంట ఆపంట అని లేకుండా వేసిన ప్రతి పంట ఎండి రైతు బతుకును పొద్దుగూకించింది. వర్షాలు కురవక చెరువులు ఎండాయి. భూగర్భజలాలు ప్రమాద స్థాయికి చేరాయి. దశాబ్దాలుగా ప్రకృతి రైతాంగానికి భారీనష్టం మిగిల్చింది. పాడి పంటలతో కళకళాడిన గ్రామసీమలు కరవు సంక్షోభంతో కళతప్పాయి. కరవు సీమకు ఆపన్న హస్తం అందించడానికి ఎన్టీరామారావు ప్రభుత్వ హయాంలో తెలుగుగంగ ప్రాజెక్టు రూపుదిద్దుకుంది. ప్రాజెక్టు ఉద్దేశ్యం మంచిదే అయినా దాని లక్ష్యం నెరవేరడానికి రెండు దశాబ్దాల సమయం పట్టింది. గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యమే ఇందుకు కారణమని వేరే చెప్పనక్కర లేదు. రైతు బాంధవుడు వై.ఎస్.రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక తెలుగుగంగకు నీరు విడుదల చేసి కరవు రైతుల కన్నీరు తుడిచారు. వై.ఎస్. ప్రభుత్వ కరుణతో మైదుకూరు మండలంలోని మైదుకూరు, శెట్టివారిపల్లె, నంద్యాలంపేట, ఉత్సలవరం, లింగాలదిన్నె, ఎల్లంపల్లె చెరువులు... దువ్వూరు మండలం చింతకుంట చెరువు, బ్రహ్మంగారిమఠం మండలంలో సోమిరెడ్డిపల్లె, మడేరు, నేలటూరు, పెద్దిరాజుపల్లె, బొక్కినేరు చెరువులు కృష్ణా జలాలతో ప్రాణంపోసుకున్నాయి. బ్రహ్మంసాగర్ ప్రధాన కాలువ పరివాహక ప్రాంతంలోని కంచెర్లమొరం, దండెపువాగు, జొన్నపుచెరువులను కృష్ణమ్మ ముద్దాడింది. కొన్నేళ్లుగా కరవు పరిస్థితులు మధ్య దుర్భర జీవితం గడిపిన మెట్ట రైతన్నలకు బంగారు రోజులు వచ్చాయి. 300 అడుగుల నుంచి 500 అడుగులకు పడిపోయిన భూగర్భజల మట్టం నేడు 10, 15 అడుగులకు చేరింది. మెట్ట రైతుల ఆశలు చిగురించాయి. చెరువు ఆయకట్టు దారులు పరివాహక ప్రాంత రైతులు కన్న కలలు కృష్ణాజలాల రాకతో సాకారం అయ్యాయి.

## చెరువులకు మహర్దశ

దశాబ్దకాలం అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఆ రెండు చెరువులకు మోక్షం లభించింది. చెరువుల అభివృద్ధికి ప్రభుత్వం అరకోటి నిధులను విడుదల చేసింది. నాబార్డు సహకారంతో మైదుకూరు ఎర్రచెరువు, శెట్టివారిపల్లె చెరువు బాగుపడ్డాయి. గత రెండేళ్లుగా ఆ చెరువులకు కృష్ణాజలాలను నింపుతున్నారు. ఆయకట్టు ప్రాధన్యతాపరం చూస్తే గత ప్రభుత్వం చేపట్టిన నీరు-మీరు కార్యక్రమం ద్వారా ఆ చెరువులు బాగుపడాల్సి ఉంది. మైదుకూరు ఎర్రచెరువుకు 30.12 లక్షలు, శెట్టివారిపల్లె చెరువుకు 22 లక్షలు కేటాయించారు. చెరువుల అభివృద్ధికి చూపిన కృషిని మైదుకూరు భూమాయపల్లె, కృష్ణాపురం, బండివారిపల్లె, తిమ్మాయపల్లె, వెంకటాపురం, వేపరాలపల్లె, శెట్టివారిపల్లె, కేశలింగాయపల్లె, అక్కులాయపల్లె, ఎల్లంపల్లె, చిన్నయ్యగారిపల్లె ప్రజలు ప్రశంసిస్తున్నారు.



శాసనసభ్యునిగా రెండున్నర ఏళ్లపాలనపూర్తి అయ్యింది. వై.ఎస్. పాలనలో ఇది తక్కువ కాలమైనా వర్తమాన జీవితం లో తగినంత సమయమే. ఈరెండున్నర ఏళ్ల పదవీకాలంలో నా అనుభవాలు.. జ్ఞాపకాలు అనుబంధాలు ఆశలు ఆశయాలు సింహావలోకనం చేసుకొంటూ మీతో కొన్ని విషయాలు మనస్సు విప్పి

పాతికేళ్లు పైబడిన రాజకీయ జీవితంలో కష్టాల్ని అనుభవాలుగా మార్చుకున్నాను. నేను శాసనసభ్యునిగా ఉంటే మీకష్టాలు గట్టెక్కుతాయని నేనిచ్చిన హామీని నమ్మారు. పార్టీకి, నాకూ అఖండ విజయం సాధించి పెట్టారు. నాపట్ల చూపిన ఆదరణకు, ప్రేమకు, అభిమానానికి కరగిపోయాను. “దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్” అంటూ మహాకవి గురజాడ అప్పారావుగారు మనిషిలోని మానవత్వాన్ని మేల్కొలిపారు. బడుగు బలహీన వర్గాలన్నింటినీ ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా వారి అభ్యున్నతికే డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి ప్రభుత్వం పెద్దపీటేస్తోంది. నేను రైతు పక్షపాతిని. ఎందుకంటే 80 శాతం ప్రజలు వ్యవసాయం మీద ఆధారపడ్డారు. వారి సమస్యలపై తొలుత దృష్టిసారించాను. ప్రజలంతా

> “గత ఏడాది వరకు మూడేళ్లపాటు కేసీకాలువ కింద ఒక ఎకరా వరిపంట పండలేదు. దీనికి కారణం గత తెలుగుదేశం ప్రభుత్వ యవ విధానాలే. గత మూడేళ్లుగా వరుసగా కేసీకాలువకు నీరు అందించి రికార్డు సాధించాం. నియోజకవర్గంలోని ప్రతిసెంటు భూమికి గంగ జలాలు అందించే

ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో జీవనం సాగించాలన్నదే నాఆకాంక్ష. నాహయాంలో అన్ని వర్గాల ప్రజలు, ముఖ్యంగా పేద వర్గాలు క్షేమంగా ఉండాలి. “నీటి పారుదల ప్రాజెక్టులు ఆధునిక దేవాలయాలు”గా అభివర్ణించిన భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ మాటలు మా ప్రభుత్వానికి నిత్య చైతన్య దీపికలు. ఆ స్ఫూర్తితో జలయజ్ఞానికి నాంది పలికాం. ఇందుకు తెలుగుగంగ ఆయకట్టు రైతాంగమే తార్కాణం. జలయజ్ఞానికి ముందూ, వెనుకా ప్రాజెక్టు పరిస్థితి అందరికీ తెలిసిందే. రెండు దశాబ్దాలుగా ఈసురోమని ఉండే ఈప్రాంత రైతాంగం ఇవ్వాళ కళకళాడుతూ కనిపిస్తోంది. అనతికాలంలో లక్షా 70 వేల ఎకరాలకు పైగా బీడుబారిన భూములు సస్యశ్యామలం కానున్నాయి. ఆవిధంగానే ఇతర ప్రాంతాల్లో వ్యవసాయ రంగాన్ని ప్రగతి పథంలో నడిపించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. కేవలం రెండున్నర ఏళ్ల కాలంలోనే 50 వేల ఎకరాలకు మించిన భూమికి నీరందిస్తున్నాం. నాకు ప్రజాప్రయోజనాలే ముఖ్యం. ప్రజలకు ప్రధాన జీవనాధారం వ్యవసాయం. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం ద్వారా పల్లె ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాం. నేలతడి కంటికి తడిని ఇస్తుంది. వ్యవసాయరంగ సంక్షేమానికి ప్రజల సహకారం సంపూర్ణంగా ఉంటుందని నమ్మాను. ఎక్కడా పట్టు సడలించలేదు. తెలుగుగంగ ప్రాజెక్టును పూర్తి చేయించేందుకు కృషి చేశా.. నేటి రబీలో తమ నియోజకవర్గంలోని మైదుకూరు, దువ్వూరు, బ్రహ్మంగారిమఠం, ఖాజీపేట మండలాల్లో బీడుగా ఉన్న భూములకు నీరందిస్తున్నాం. ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం. నా మహాస్వప్నం ఫలించింది. జలయజ్ఞం ఫలితాలను అనుభవిస్తూ ఆనందభాష్పాలు రైతులు రాలుస్తుంటే మహానందంగా ఉంది. రైతు సంక్షేమమే ధ్యేయంగా ఎన్నికల వాగ్దానాన్ని తూ.చ. తప్పకుండా అమలు చేశామనడానికి రైతన్నల ఆనందమే తార్కాణం.

గత కొన్నేళ్లుగా అతివృష్టి, అనావృష్టి అన్నదాతల జీవితాలతో చెలగాటమాడుతున్నాయి. ప్రతిఏటా రైతుబతుకు ఒడిదుడుకులతో సాగుతోంది. ముందుకుపోతే గొయ్యి వెనుక్కుపోతే నుయ్యి అన్నచందంగా తయారైంది. వ్యవసాయాన్ని నమ్ముకున్నందుకు తిండి కూడా కరువైంది. భారమవుతున్న రైతు బతుకుకు బంగారు భవిష్యత్తు కల్పించేందుకు వ్యవసాయాభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నాం. నియోజకవర్గంలోని ప్రతిసెంటు భూమికి నీరు అందించే బృహత్తర కార్యాచరణ పూర్తయ్యింది. సామాజికసమస్యలకు సత్వర పరిష్కారం చూపుతూ ప్రజాతీర్పే అడుగుజాడగా అభివృద్ధిపయనం సాగిస్తున్నాను. గత ఏడాది వరకు

> “నీటి పారుదల ప్రాజెక్టులు ఆధునిక దేవాలయాలుగా అభివర్ణించిన భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ మాటలు మా ప్రభుత్వానికి నిత్య చైతన్య దీపికలు. ఆస్ఫూర్తితో జలయజ్ఞానికి నాంది పలికాం. ఇందుకు తెలుగుగంగ ప్రాజెక్టు

మూడేళ్లపాటు కేసీకాలువ కింద ఒక ఎకరా వరిపంట పండలేదు. దీనికి కారణం గత తెలుగుదేశం ప్రభుత్వ విధానాలే. గత మూడేళ్లుగా వరుసగా కేసీకాలువకు నీరు అందించి రికార్డు సాధించాం. నియోజకవర్గంలోని ప్రతిసెంటు భూమికి గంగ

జలాలు అందించే ప్రక్రియ పూర్తి చేశాం. వ్యవసాయాభివృద్ధికి శాస్త్ర సాంకేతికపరిజ్ఞానం ఎంతో అవసరమని భావించి వ్యవసాయ శాస్త్రవేత్తలే రైతుల

> "నాకు ప్రజాప్రయోజనాలే ముఖ్యం. ప్రజలకు ప్రధాన జీవనాధారం వ్యవసాయం. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం ద్వారా పల్లె ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాం. నేల తడి కంటికి తడిని ఇస్తుంది. వ్యవసాయరంగ సంక్షేమానికి ప్రజల సహకారం సంపూర్ణంగా ఉంటుందని నమ్మాను. ఎక్కడా పట్టు సడలించలలేదు. తెలుగుగంగ ప్రాజెక్టు ను పూర్తి

పొలాల్లోకి వెళ్తున్నారు. గ్రామాల్లో శిక్షణా శిబిరాలు నిర్వహించడం వ్యవసాయ క్షేత్రాల్లో పంట పొలాల్లో చీడపీడల నివరాణకు ప్రత్యక్ష సూచనలివ్వడం వంటి కార్యక్రమాలు ఎన్నడూ లేని విధంగా అమలు జరుగుతున్నాయి. టమోటా,, కేపీ ఉల్లి తదితర ఉద్యాన పంటలను ప్రత్యేక ప్యాకేజీ కింద అభివృద్ధి చేస్తున్నాం. ఈ ఏడు కేపీ ఉల్లి పసుపు తదితర పంటలకు గిట్టుబాటు ధరల లభించింది. రైతు సంక్షేమానికి ఏళ్ళ తరబడి మూతపడ్డ చెన్నూరు చక్కెర పరిశ్రమను పున:ప్రారంభించాం .పరిశ్రమ పునరుద్ధరణకు 17 కోట్ల రూపాయల నిధులు తెప్పించగలిగాం. ఈ ఏడాది అధిక విస్తీర్ణంలో చెరకు సాగు అయ్యే విధంగా రాయితీ పథకాలు రైతులకు అందిస్తున్నాం.


వ్యవసాయరంగానికి ప్రధాన అవసరం విద్యుత్తు. వ్యవసాయరంగం సంక్షోభంనుంచి గట్టెక్కి పూర్వవైభవం సంతరించుకోవాలంటే కరెంటు బిల్లుల భారం తగ్గాలి. ఆ దిశగా కాంగ్రెస్ పార్టీ ఆలోచించింది. అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి ఉచిత విద్యుత్తు ఫైలు మీద సంతకం చేశారు. ఇది ఎన్నికల స్టంట్‌గా దుస్సాధ్యమైనదిగా వెక్కిరించినవారి నోళ్లు మతపడ్డాయి. రెండున్నర ఏళ్లుగా ఉచిత కరెంటును నిరాటంకంగా 95 శాతం రైతాంగానికి ఇవ్వగలుగుతున్నాం. కరెంటు బిల్లులు కట్టలేక అలోలక్ష్మణా అంటూ అలమటించిన రైతులకు విద్యుత్తు బకాయిలు రద్దు చేశాం. ఉచిత విద్యుత్తుతోపాటు బకాయిలు రద్దుతో ఈ ప్రాంత రైతులు అత్యధికంగా లాభపడ్డారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండున్నర ఏళ్ల కాలంలో ఊహించని ప్రగతిని సాధించింది వ్యవసాయరంగం.

సాగునీటి తరహాలో తాగునీటికి అత్యధిక ప్రాధాన్యమిస్తున్నాను. నియోజకవర్గంలోని మైదుకూరు, ఖాజీపేట, బ్రహ్మంగారిమఠం దువ్వూరు మండలాలకు చెందిన గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడికి పరిష్కారం చూపుతున్నాను. మైదుకూరు, ఖాజీపట, మండలాల్లో ని 105 గ్రామాల ప్రజల తాగునీటి అవసరాలు తీర్చేందుకు 17.3 కోట్ల రూపాయలతో పెన్నానది ఒడ్డున పుష్పగిరి గుట్టపై భారీ తాగునీటి జలాశయం నిర్మాణం చేపట్టాం. రానున్న వేసవికి ఈపథకం పూర్తవుతుంది. నియోజకవర్గంలోని ప్రతి పల్లెకు శాశ్వత మంచినీటి పథకం కోసం విదేశాల నుంచి 20 లక్షల రూపాయలతో వాటర్‌ట్యాంకు ఏర్పాటు చేశాను. పంచాయతీ రాజ్ విభాగంలోని 70 కి.మీ రహదారులను ఆర్ అండ్‌బీకి అప్పగించాం. 30 కి.మీ రహదారిని నాబార్డు నిధులతో బాగు చేయించాం. 45 కి.మీ. పంచాయతీ రహదారులను బీటీ రహదారులుగా తీర్చిదిద్దాను. బ్రహ్మంగారిమఠం మండలంలోని ముదుమాల-మల్లేపల్లె రహదారికి 1.30 కోట్లు, పలుగురాళ్లపల్లె-రేకులకుంట రహదారికి 1.54 కోట్లు, నందిపల్లె-మల్లేపల్లె రహదారికి రూ. 75 లక్షలు ఖాజీపేట మండలం ఏటూరు-మిడుతూరు రహదారికి రూ. 1.30 కోట్లు, శెట్టివారిపల్లె-అన్నలూరు- ఖాజీపేట రహదారికి 1.10 కోట్లు నిర్మాణ పనులు చేపట్టాం.

స్వంత ఇంటి కల ప్రతి గృహస్తుకూ ఉంటుంది. ఇల్లు మంచినీరు, మరుగుదొడ్డి, విద్యుత్తు సదుపాయం ఇందిరమ్మపథకంలో కల్పిస్తున్నాం. మహిళ మీదనే కుటుంబ భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని నేను నమ్ముతాను. ఇంటి చక్కదిద్దే మహిళ సమాజ అభివృద్ధికి పాటుపడుతున్నట్లే లెక్క. అందుకే మహిళ పవిత్ర స్థానం లభిస్తుంది. మహిళ కేవలం వంటింటికి పరిమితం కాకుండా తన కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోగలిగేలా పావలా వడ్డీకే రుణ సదుపాయం కల్పిస్తున్నది. ఇందిర

**- డాక్టర్ డి.ఎల్. రవీంద్రా రెడ్డి**




ఏన్నేళ్ళ నిరీక్షణ !
ఏన్ని తరాల కల !!
బీడు భూముల్ని తడిపే జల కళ కోసం ఎన్నెన్ని ఎదురు చూపులు
కరవు రైతుల కన్నీళ్ళు తుడవడమే ప్రజాసేవగా
కరవు నేలపైకి నీళ్ళు పారించడమే రాజకీయ ధ్యేయంగా -
ఎన్నెన్ని ఉద్యమాలు చేశాం !
ఈ రాళ్ళ సీమను రతనాల సీమగా మార్చాలని -
మెట్టరైతు కళ్ళల్లో వసంతాలు పూయించాలని
ఎన్నెన్ని ఆందోళనల్ని భూజాలకెత్తుకున్నాం !
కదలని ఎద్దులాంటి ప్రభుత్వాల్ని పొడిచేందుకు
ప్రశ్నల ముల్లుగర్రలమయ్యాం
కరవు ఉద్యమాల చర్నాకోలలమయ్యాం
ఇన్నేళ్ళకు మా కల ఫలించింది
జలకళ సాకారమయింది.
జలయజ్ఞ నిర్మాత రాజశేఖరుని పథ నిర్దేశాన నదీజాలాలు
ఇక్కడి బీడు భూముల్ని తడపడానికి పరుగెత్తుకొస్తున్నాయి
నాడు ఇందిరమ్మ చేతిలో పురుడు పోసుకున్న బ్రహ్మంసాగరం
నేడు సోనియమ్మ కరస్పర్శతో జాతికి అంకితమవుతోంది.
ఈ సందర్భాన రైతులందరీ పక్షాన -
నీళ్లకు వందనాలు
నదీమతల్లికి వందనాలు
జలసాధకులకు వందనాలు
జలయజ్ఞానికి వందనాలు ... !!